E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు  జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం :

9959812941-9949356387

PUBLISHED: HYDERABAD, JANGAON  సంపుటి :01  సంచిక :85  బుధవారం  26 ఆగస్టు 2026  ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్  పేజీలు: 04  వెల :05/-

## ఏకగ్రీవం చేస్తే టికెట్ కట్!

ఏకగ్రీవాలపై జగన్ కీలక హెచ్చరిక

స్థానిక పోరుకు వైసీపీ రెడీ

కార్యకర్తలకు అండగా ఉండాలని పిలుపు

బలమైన అభ్యర్థుల ఎంపికపై ఫోకస్

గెలుపే లక్ష్యం.. ఈగోలకు నో

60 రోజులు నియోజకవర్గాల్లోనే ఉండాలి

పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి



2 లో

**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. గతంలో స్థానిక ఎన్నికల సందర్భంగా అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, ప్రలోభాలు చూశామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని జగన్ సూచించారు.

## రేవంత్ విదేశీ టూర్‌పై కొత్త రగడ!

రేవంత్‌పై అర్వింద్ సంచలన ఆరోపణలు

దేశ భద్రతకే ముప్పంటూ ఫైర్

రేవంత్ విదేశీ టూర్‌పై తీవ్ర విమర్శలు

దేశ వ్యతిరేక శక్తులతో సంబంధాలంటూ ఆరోపణ

రేవంత్ కదలికలపై నిఘా తప్పదంటూ వ్యాఖ్య

విద్యారంగంపై సర్కారుకు చురకలు

ఫీజు బకాయిలపై అర్వింద్ ఆగ్రహం

2 లో

## నకిలీ వైద్యుల గుట్టురట్టు!

హైదరాబాద్‌లో నకిలీ వైద్యుల కలకలం

11 మంది ఫేక్ డాక్టర్లు అరెస్ట్

అర్హత లేకుండానే వైద్య సేవలు

ప్రిస్క్రిప్షన్లు, ఇంజెక్షన్లతో మోసం

క్లినిక్‌లపై పోలీసుల మెరుపు దాడులు

2 లో

## సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమరం!



2 లో

సమావేశాల నిర్వహణపై తొలి రోజే నిర్ణయం

కీలక బిల్లులు, విధానాలపై ప్రభుత్వ కసరత్తు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై విపక్షాల పోరాటం

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై సభలో ప్రశ్నలు

22ఏ జీవోపై ప్రభుత్వాన్ని నిలదీయనున్న ప్రతిపక్షాలు

అసెంబ్లీలో అధికార విపక్షాల మధ్య హీట్ పెరగనుంది

## కుల వివక్షపై పోరాటం

సామాజిక సమానత్వమే లక్ష్యం

అగ్రవర్ణ మహనీయుల సేవల ప్రస్తావన

బుద్ధుడు, మహావీరుడి సందేశం


బసవణ్ణ వివక్షకు వ్యతిరేకం

వివేకానంద సమానత్వ బోధన

సాహూ మహారాజు రిజర్వేషన్లకు బాట

అల్లూరి గిరిజనుల కోసం పోరాటం

మహనీయుల సేవలను గుర్తుచేసిన కవిత



**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** భారత చరిత్రలో శతాబ్దాలుగా పేరుకుపోయిన కుల వ్యవస్థ, అంటరానితనం, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎందరో మహనీయులు శ్రమించారని, ముఖ్యంగా సాంప్రదాయక అగ్రవర్ణాల్లో జన్మించినా తమ సామాజిక హోదాను పక్కనపెట్టి దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం పోరాడిన చారిత్రక పురుషుల పాత్ర మరువలేనిదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రత్యేక వ్యాసంలో పలువురు సంఘ సంస్కర్తల సేవలను స్మరించుకున్నారు.

క్రీస్తు పూర్వం 6వ శతాబ్దం నుంచే సమాజంలో ఉన్నత వర్గాలకు చెందిన వారు నిమ్న వర్గాల అభ్యున్నతికి బాటలు వేశారని కవిత తెలిపారు. రాజ కుటుంబాలను వదులుకుని సమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విప్లవాన్ని తెచ్చిన గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు పుట్టుకతో ఎవరూ గొప్పోళ్లు కాదని, కరుణ, జ్ఞానమే మనిషి విలువను నిర్ణయిస్తాయని చాటిచెప్పారని గుర్తుచేశారు.

2 లో

## తెలుగు రాష్ట్రాలకు వర్ష గండం

అల్పపీడన ప్రభావంతో వర్షాల జోరు

ఏపీ తీరంలో ఈదురుగాలుల బీభత్సం

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు


తెలంగాణలో భారీ వర్షాలకు అవకాశం

పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు

రైతులు, వాహనదారులకు కీలక హెచ్చరిక

చెట్లు, విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తత

2 లో



# రేవంత్ కేబినెట్‌లో 'మార్పుల' మంత్రం!

**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో శ్రావణ మాసంలో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని ప్రచారం జోరుగా సాగుతున్నది. ఒకరిద్దరు మంత్రులను తొలగించి, వారి స్థానంలో కొత్తవారిని మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉంటుందని చర్చ జరుగుతున్నది. కేబినెట్ నుంచి తప్పించే జాబితాలో కొండా సురేఖ పేరు తప్పనిసరిగా ఉంటుందని తెలుస్తున్నది. అదేసమయంలో మంత్రుల శాఖలను సైతం మార్చేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తున్నట్టు కాంగ్రెస్ వర్గాల్లో డిస్కషన్ ఉంది.

డెడ్‌లైన్ సెప్టెంబరు 10?

సెప్టెంబరు 10 వరకు శ్రావణమాసం ఉంది. ఈలోపే కేబినెట్ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని ఏఐసీసీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అయితే వర్షకాల అసెంబ్లీ సమావేశాలను సెప్టెంబరు7 నుంచి ప్రారంభించి, రెండు మూడు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

మిగతాది 2 లో..

- కేబినెట్ ప్రక్షాళనకు ముహూర్తం?
- ఆ ముగ్గురిపై వేటు?
- సెప్టెంబరు 10లోపే మార్పులు!
- శాఖల మార్పుపైనా కసరత్తు
- ఒప్పించాల్సిన బాధ్యత హైకమాండ్‌దే!
- సురేఖ ఎపిసోడ్‌తో కీలక మలుపు
- కొత్త బెర్తులపై సామాజిక సమీకరణాలు
- ఢిల్లీ పిలుపుపై ఉత్కంఠ
- రాజీనామా.. లేదంటే బర్తరఫ్?

## కులగణనపై కాంగ్రెస్ ఫైర్!

మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ

ఓపెన్ ఎండెడ్ విధానం వద్దు

డ్రాప్‌డౌన్ జాబితా పెట్టాలి

కులాల పేర్లతో గందరగోళం వద్దు

ఓబీసీలకు నష్టం జరుగుతుందన్న ఆందోళన

తెలంగాణ, బిహార్ విధానం అమలు చేయాలి

కొత్త ప్రశ్నావళి రూపొందించాలని డిమాండ్

రాజకీయ పార్టీలు, నిపుణులతో చర్చించాలి

కచ్చితమైన కులగణన అవసరం



**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం అమలు చేయాలంటే కచ్చితమైన కులగణన అత్యవసరమని, అయితే కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కులాల నమోదు కోసం ఎంచుకున్న 'ఓపెన్-ఎండెడ్' ప్రశ్నల విధానం గందరగోళానికి దారితీస్తుందని లోక్‌సభ, రాజ్యసభ ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వారు ఒక సంయుక్త లేఖ రాశారు.

2 లో

## విద్యాశాఖ మంత్రులకు సీపీజే చీఫ్ లేఖ!

మంత్రులకు ఆరు కీలక ప్రశ్నలు

స్కూళ్ల పరిస్థితిపై సూటి ప్రశ్నలు

మౌలిక వసతులపై సీపీజే ఆరా

టీచర్ ఖాళీలపై కీలక ప్రశ్నలు

బడ్జెట్ ఖర్చులపై వివరాలు కోరుతూ

కొత్త పాఠశాలలపై సూటి ప్రశ్న

టీచర్లపై పనిభారంపై ప్రశ్నలు



**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, అధ్వాన పరిస్థితులపై 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు, కన్వీనర్ అభిజీత్ దిప్కే అన్ని రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులకు బహిరంగ లేఖ రాశారు.

2 లో

## శ్రీశైలంలో ఘోర విషాదం!



2 లో

**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీశైలం లో ఎవరూ ఉహించని విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం గా మారింది. శ్రీశైలంలోని వడ్డెర సత్రంలో వారు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## ఓటర్లకు ఈసీ బిగ్ రిలీఫ్




2 లో

92 లక్షల ఓటర్లకు ఊరట

స్వయంగా రావాల్సిన అవసరం లేదు

కుటుంబ సభ్యులకు డాక్యుమెంట్ల అవకాశం

వృద్ధులు, వికలాంగులకు వెసులుబాటు

వలస ఓటర్లకు భారీ ఊరట

బీఎల్‌వోలకు డాక్యుమెంట్ల అందజేత

80 లక్షల నోటీసులు జనరేట్

నోటీసుల పంపిణీ ఇప్పటికే షురూ

ఓట్ల తొలగింపుపై ఆందోళన

# శ్రీశైలంలో ఘోర విషాదం!



**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీశైలం లో ఎవరూ ఉహించని విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం గా మారింది. శ్రీశైలంలోని వడ్డెర సత్రంలో వారు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే మృతులను సత్యసాయి జిల్లా బత్తలపల్లి వాసులుగా గుర్తించారు. ఈ నెల 20న శ్రీశైలానికి వచ్చిన కుటుంబ సభ్యులు వడ్డెర సత్రంలోని ఓ రూమ్ లోకి వెళ్లి తలుపులు పెట్టుకున్నారు. గడిచిన మూడు రోజులుగా ఆ రూమ్ నుంచి ఎవరూ బయటకు రాకపోవడంతో సత్రం సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని రూమ్ తలుపులు తెరవగా ఐదుగురు ఆత్మహత్య చేసుకొని ఉండటాన్ని గమనించారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. మృతులను బత్తలపల్లి వాసులు అయినా సుధాకర్, ఆదిలక్ష్మి, మల్లేశ్వరి, శ్రీదేవి, మణికంఠగా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మృత దేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉంటే ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన శ్రీశైలంలో అది కూడా శ్రావణమాసంలో ఐదుగురు ఆత్మహత్య చేసుకొవడం తీవ్ర కలకలం గా మారింది.

# ఓటర్లకు ఈసీ బిగ్ రిలీఫ్

**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** రాష్ట్రంలో ఎస్ఐఆర్ రెండో దశలో కేంద్ర ఎన్నికల సంఘం నిబంధలను సడలించింది. మ్యాపింగ్ కానీ వారు, పేర్లు, వయస్సు తదితర వాటి వల్ల అనామిలిస్ నోటీసులు అందుకునే వారు స్వయంగా వారే రావాలనే నిబంధనను కేంద్ర ఎన్నికల సంఘం మినహాయించింది. రాష్ట్రంలో వీరు 92 లక్షల వరకు ఉండటంతో ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు స్వయంగా రావడం వల్ల తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, వీరందరి డాక్యుమెంట్స్‌ను స్వయంగా డాక్యుమెంట్స్ ఇవ్వడానికి ఏఈఆర్ఓల వద్దకు వస్తే తక్కువ సమయంలో వీటిని పరిష్కారం కష్టంతరం అవుతుందని గుర్తించారు. అదే సమయంలో వికలాంగులు, వృద్ధులు, విదేశాల్లో ఉన్న వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు స్వయంగా తమ ప్రాంతానికి రావడం వ్యయ ప్రయాసాలతో కూడినది కావడంతో ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించినట్టుగా సమాచారం. డాక్యుమెంట్స్‌ను వారి కుటుంబ సభ్యులు ఎవరైనా సంబంధించిన బీఎల్‌వోకు ఇస్తే సరిపోతుందని, ఆ డాక్యుమెంట్స్‌ను బీఎల్‌వో అప్‌డేట్? చేస్తారు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని గుర్తించారు. ఈ మేరకు సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్?లో ఆదేశాలు, సూచనలు ఇచ్చినట్టుగా సమాచారం.

నోటీసుల పంపిణీ..

రాష్ట్రంలో ఇప్పటికే 80 లక్షలకుపైగా నోటీసులను జనరేట్ చేశారు. వీటి పంపిణీ కూడా ఇప్పటికే ప్రారంభం అయింది. త్వరలోనే పంపిణీ పూర్తి చేసి వారి డాక్యుమెంట్స్ కలెక్ట్ చేసుకోనున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 73లక్షల ఓట్లు తొలగిపోయాయి. మిగిలిన వాటిల్లో కూడా 92 లక్షల ఓటర్లకు నోటీసులు అందించాల్సి ఉంది. వీరు స్వయంగా వచ్చి డాక్యుమెంట్స్ ఇవ్వాలంటే... అంత భారం భరించే అవకాశం లేదని, ప్రయాణం, సెలవులు, ఉద్యోగాలకు సెలవు పెట్టి సొంత ప్రాంతానికి వచ్చి డాక్యుమెంట్ ఇవ్వడం అనేది కష్టమని, తమ ఓటు పోయినా పరువాలేదని అనుకుంటారని, ఈ నేపథ్యంలో ఇంకా లక్షల సంఖ్యలో ఓట్లు పోయే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు, అధికారులు అంచనా వేశారు. దీంతో ఈ సమస్యకు సానుకూలమైన పరిష్కారం దొరకబట్టాలని ఆలోచన చేసి కుటుంబ సభ్యులు అయినా కూడా అవసరమైన డాక్యుమెంట్స్ ఇస్తే పరిపోతుందని వెసులుబాటు కల్పించారు.

# విద్యాశాఖ మంత్రులకు సీపీజే చీఫ్ లేఖ!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను ప్రజలకు బహిరంగంగా వెల్లడించాలని ఈ లేఖ ద్వారా డిమాండ్ చేశారు. స్కూల్ లీక్ కరో కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో సదుపాయల వాస్తవపరిస్థిపై దృష్టి సారించిన సీజేపీ ఈ మేరకు అన్ని రాష్ట్రాల మంత్రులకు లేఖ రాయడం హాట్ టాపిక్ గా మారింది.

విద్యాశాఖ మంత్రులకు 6 కీలక ప్రశ్నలు:

స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచినా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, సరైన తరగతి గదులు, ఆఖరికి కూర్చోవడానికి బెంచీలు కూడా లేకపోవడం పట్ల అభిజీత్ దీప్కే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న దృశ్యాలు జంతువుల కంటే దారుణమైన పరిస్థితుల్లో పిల్లలు చదువుకుంటున్నట్లు చూపిస్తున్నాయని, ఇవి ప్రతీ ఒక్కరినీ ఆలోచింపజేయాలని అన్నారు. ప్రాథమిక వసతులే లేనప్పుడు దేశం ఎలా పురోగమిస్తుందని ప్రశ్నిస్తూ, విద్యావ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన బాగుచేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అసలు పరిస్థితి ఏంటో ప్రజలకు తెలియజేయడానికి విద్యాశాఖ మంత్రులకు ఆరు ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలకు వివరాలను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఆరు ప్రశ్నలు ఇవే:

1.గత ఐదేళ్లలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలను బాగుచేశారు? ప్రస్తుతం ఎన్ని పాఠశాలలకు పూర్తిస్థాయి మరమ్మత్తులు అవసరం?

2. రాష్ట్రంలో మంజూరైన టీచర్ పోస్టులు ఎన్ని, అందులో పనిచేస్తున్నవారు ఎంతమంది, ఖాళీలు ఎన్ని ఉన్నాయి?

3. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల కోసం ఎంత బడ్జెట్ కేటాయించారు? అందులో అసలు ఖర్చు చేసింది ఎంత?

4. కొత్త పాఠశాలల అవసరం: ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందడానికి ఇంకా ఎన్ని కొత్త ప్రభుత్వ పాఠశాలలు అవసరం?

5. ఉపాధ్యాయులకు బోధన కాకుండా ఇతర ఏయే బోధనేతర బాధ్యతలను అప్పగిస్తున్నారు?

6.ఎంతమంది విద్యార్థులకు కంప్యూటర్లు, డిజిటల్ విద్య, శుభ్రమైన మరుగుదొడ్లు, ఆట వస్తువులు అందుబాటులో ఉన్నాయి?

రాజకీయాంశం కాదు:

ఇది ఏ ఒక్క ప్రభుత్వానికో లేదా రాజకీయ ఉద్యమానికో సంబంధించిన అంశం కాదని, మన పిల్లల భవిష్యత్తుకు సంబంధించినదని దీప్కే లేఖలో పేర్కొన్నారు. ప్రతీ చిన్నారికి సురక్షితమైన తరగతి గది, తాగునీరు, మరుగుదొడ్డి మరియు బోధించడానికి ఉపాధ్యాయుడు ఉండటం వారి ప్రాథమిక హక్కు అని స్పష్టం చేశారు.

# సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమరం!

**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ, సామాజిక పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశాలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఉభయ సభలను ఎన్ని రోజుల పాటు నిర్వహించాలనే అంశంపై తొలి రోజు సమావేశం అనంతరం స్పీకర్ నేతృత్వంలో జరిగే శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీలో అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక బిల్లులు, విధానపరమైన నిర్ణయాలను సభ ముందు ఉంచే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసేందుకు ప్రధాన ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, పాలిటెక్నిక్ కళాశాలల సమస్యలు మరియు రిజిస్ట్రేషన్ల చట్టంలోని వివాదాస్పద 22 ఏ జీవో అమలు పై సభలో నిలదీసేందుకు విపక్షాలు కార్యాచరణ రచిస్తున్నాయి. ప్రజా సమస్యలపై శాసనసభ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య వాడివేడి చర్చలు, మాటల యుద్ధం జరిగే అవకాశముండటంతో ఈ సమావేశాలపై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష గండం



**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో రాగల రెండు నుంచి మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ముఖ్యంగా తీరప్రాంతం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశముండటంతో సముద్రం అల్లకల్లోలంగా మారే ప్రమాదముందని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు మత్స్యకారులెవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది.

మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో గంటకు దాదాపు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే ఆస్కారముందని అధికారులు పేర్కొన్నారు. ఆకాశం మేఘావృతమై ఉంటూ ఉక్కపోత నుంచి ఉపశమనం లభించడంతో పాటు కొన్నిచోట్ల ఈదురుగాలులతో కూడిన జల్లులు పడే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బలహీనమైన నిర్మాణాలు, చెట్లు, విద్యుత్ స్తంభాల కింద ఉండకూడదని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తడవకుండా భద్రపరుచుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఉక్కపోత ప్రభావంతో వాతావరణంలో సంభవించిన మార్పుల వల్ల రాష్ట్రంలో మోస్తరు నుంచి తీవ్రమైన వర్షాలు కురిసే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ వెల్లడించారు. తాజా అలర్ట్ ప్రకారం పశ్చిమ, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మధ్యాహ్నం వేళ ప్రారంభమై మరుసటి రోజు ఉదయం వరకు చెదురుమదురుగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఎండ వేడిమి వల్ల ఏర్పడిన ఉష్ణప్రసరణ ప్రక్రియ వర్ష మేఘాల ఏర్పాటుకు దోహదం చేయడంతో ఈ వర్షాలు కురువనున్నట్లు అంచనా వేశారు. ముఖ్యంగా సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, సిద్దిపేట, యాదాద్రి-భువనగిరి, జనగామ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి-కొత్తగూడెం, నల్గొండ జిల్లాల్లో మధ్యాహ్నం నుంచి రాత్రి వేళల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి తీవ్ర వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కుల వివక్షపై పోరాటం

మొదటి పేజీ తరువాయి

మధ్యయుగంలో బసవణ్ణ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినా కులం, వృత్తి ఆధారిత వివక్షను వ్యతిరేకించారని, శ్రమకు గౌరవం ఇస్తూ వీరశైవాన్ని ప్రచారం చేశారని తెలిపారు. అలాగే కాయస్థ కులానికి చెందిన స్వామి వివేకానంద అంటరానితనాన్ని తీవ్రంగా ఖండిస్తూ, దళితుల అభ్యున్నతికి విద్య, ఆధ్యాత్మిక సమానత్వం అవసరమని నొక్కిచెప్పారన్నారు.

ఆధునిక భారత చరిత్రలోనూ అగ్రవర్ణాల నుంచి వచ్చి బహుజనుల కోసం కృషి చేసిన వారు ఎందరో ఉన్నారని కవిత పేర్కొన్నారు. కొల్హాపూర్ మరాఠా రాజవంశానికి చెందిన ఛత్రపతి రాజర్షి సాహూ మహారాజు 1902లోనే సంస్థాన ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారని, బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించారని కొనియాడారు. తమిళనాడులో శ్రీరామలింగ స్వామి సమభావాన్ని ప్రచారం చేయగా, తెలుగు రాష్ట్రాల్లో అల్లూరి సీతారామరాజు గిరిజనులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి విముక్తికి పోరాడారని వివరించారు.

వీరితో పాటు మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, దయానంద సరస్వతి, ఆచార్య వినోబా భావే, గురజాడ అప్పరావు, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి మహనీయులు తమ జన్మతః వచ్చిన భావజాలాన్ని పక్కనపెట్టి సమాజ మార్పునకు కృషి చేశారని కవిత ఆ వ్యాసంలో పేర్కొన్నారు.


# కులగణనపై కాంగ్రెస్ ఫైర్!

మొదటి పేజీ తరువాయి

ఒకే కులాన్ని వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లు, ఉపకులాలతో పిలుస్తారని, ఓపెన్-ఎండెడ్ విధానంలో ప్రజలు చెప్పిన పేరును యథాతథంగా నమోదు చేస్తే కులాల పేర్లు లక్షల్లో నమోదై మొత్తం డేటా నిరుపయోగంగా మారుతుందని స్పష్టం చేశారు. సరైన గణాంకాలు లేకపోతే వెనుకబడిన (ఓబీసీ), అత్యంత వెనుకబడిన వర్గాలకు విద్య, ఉపాధి, ప్రభుత్వ పథకాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుందని, అసలు ఈ విధానంలో 'వెనుకబడిన తరగతి' అనే పదమే లేకపోవడం శోచనీయమని వారు లేఖలో పేర్కొన్నారు.

దీనికి పరిష్కారంగా ఎస్సీ, ఎస్టీల తరహాలోనే ఇతర కులాల నమోదు కోసం ముందుగానే సిద్ధం చేసిన ఒక 'డ్రాప్-డౌన్' జాబితాను ప్రశ్నావళి లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ జాబితాను సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల ప్రభుత్వ రికార్డులు, భారత ఆంత్రోపోలాజికల్ సర్వే ఆధారంగా రూపొందించవచ్చని సూచించారు. ఇప్పటికే తెలంగాణ (2024), బీహార్ (2022) రాష్ట్రాల్లో చేపట్టిన కుల సర్వేల్లో ఇదే మెరుగైన విధానాన్ని అమలు చేశారని గుర్తు చేస్తూ, ఆయా రాష్ట్రాల కులాల జాబితా ప్రతులను లేఖకు జతచేశారు. ప్రస్తుత అశాస్త్రీయ విధానంతో చేపడుతున్న కులగణనను తాము అంగీకరించబోమని, తక్షణమే ఈ ప్రశ్నావళిని రద్దు చేసి రాజకీయ పక్షాలు, నిపుణులు, ప్రజలతో విస్తృతంగా చర్చించి పక్కా ప్రణాళికతో కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# నకిలీ వైద్యుల గుట్టురట్టు!



**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** మహా నగరం హైదరాబాద్‌లో 11 మంది నకిలీ డాక్టర్లు అరెస్ట్ కావడం తీవ్ర కలకలం గా మారింది. ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న భారీ నకిలీ డాక్టర్ల ముఠా గుట్టును సిటీ పోలీసులు రట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన పోలీసులు, డాక్టర్లుగా చలామణి అవుతున్న 11 మంది నకిలీ వైద్యులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కనీస వైద్య విద్య, గుర్తింపు పొందిన డిగ్రీలు లేకపోయినా.. పెద్ద పెద్ద ప్రిస్క్రిప్షన్ రాస్తూ, ఇంజెక్షన్లు, యాంటీబయాటిక్స్ ఇస్తూ సామాన్య ప్రజలను మోసగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

వీరిలో కొందరు నకిలీ సర్టిఫికెట్లతో ప్రైవేట్ క్లినిక్‌లు నడపడమే కాకుండా, మరి కొందరు ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పేర్లను వాడుకుంటూ వైద్య సేవలు అందిస్తున్నట్లు విచారణలో తేలింది. వీరి క్లినిక్‌ల నుంచి భారీ ఎత్తున నకిలీ లెటర్‌హెడ్‌లు, అనుమతి లేని మందులు, వైద్య పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అమాయక ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న ఇలాంటి నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అర్హత లేని వ్యక్తుల వద్దకు వెళ్లి చికిత్సలు చేయించుకోవద్దని ప్రజలకు పోలీసు ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

# సీఎం టూర్.. అర్వింద్ ఫైర్!




**న్యూస్ డెస్క్, 25 ఆగస్టు (తెలుగు గళం):** తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహార శైలి రాష్ట్ర శాంతిభద్రతలకే కాకుండా దేశ భద్రతకు కూడా ముప్పుగా మారిందని ఆయన ఆరోపించారు. మంగళవారం ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన అర్వింద్, సీఎం రేవంత్ విదేశీ పర్యటనలు, పరిపాలనా తీరుపై పలు సంచలన వ్యాఖ్యలు చేశారు.

దేశ వ్యతిరేక శక్తులతో సంబంధాలు:

విదేశాలలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడేందుకు దేశ వ్యతిరేక శక్తులు మాత్రమే ఉన్నాయా అని అర్వింద్ ప్రశ్నించారు. సీఎం విదేశీ పర్యటనల్లో దేశంపై విషం చిమ్మే వారితో చేతులు కలుపుతున్నారని, ఇక్కడ చిచ్చు రగిలించి రాజకీయ లబ్ధి పొందడమే ఆయన లక్ష్యమని ధ్వజమెత్తారు. కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని తాను గతంలోనే చెప్పానని గుర్తుచేసిన అర్వింద్, ఇకపై రేవంత్ ప్రతీ కదలిక జాతీయ భద్రతా సంస్థల స్కాన్ కింద ఉంటుందని వ్యాఖ్యానించారు.

ఉన్న వాటికే దిక్కులేదు..

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక విద్యాసంస్థలు మూతపడే పరిస్థితికి వచ్చాయని అర్వింద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన బకాయిలను క్లియర్ చేసి, రెగ్యులర్‌గా విడుదల చేస్తామని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించి, ఇప్పుడు ఆ హామీని గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న విద్యా సంస్థలను నాశనం పట్టిస్తూ విదేశాల నుంచి ఏ విద్యాసంస్థలను తీసుకొస్తారని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్నవన్నీ పనికిమాలిన కథలని కొట్టిపారేశారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాదని తెలంగాణ ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారన్నారు.

# ఏకగ్రీవం చేస్తే టికెట్ కట్!

మొదటి పేజీ తరువాయి



ఇవి కేవలం గెలుపోటములకు సంబంధించిన ఎన్నికలు కాదని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన ఎన్నికలని అన్నారు. అధికార పార్టీ నుంచి ఎలాంటి ఒత్తిళ్లు, దౌర్జన్యాలు ఎదురైనా నాయకుడు తమ వెంట ఉన్నాడనే భరోసా కార్యకర్తలకు కల్పించాలని సూచించారు. పార్టీ ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు జగన్.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు..

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటన తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీ చైర్మన్, మేయర్ వంటి కీలక పదవులకు బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని పార్టీ నేతలకు సూచించారు. అవసరమైన చోట కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కుటుంబ సభ్యులను కూడా పోటీలోకి దింపడానికి వెనుకాడవద్దని అన్నారు. ఏకగ్రీవాలకు అంగీకరిస్తే కఠిన నిర్ణయాలు ఉంటాయని జగన్ హెచ్చరించారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలు జరిగేందుకు అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే, తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి కో-ఆర్డినేటర్లు పార్టీ అభ్యర్థులుగా ఉండరని తెలిపారు. ఎన్నికల అనంతరం అభ్యర్థులను ఎక్కడెక్కడ నిలబెట్టారు, వారికి ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంత బలంగా మద్దతిచ్చారనే అంశాలపై నివేదికలు తీసుకుంటానని చెప్పారు.

స్థానిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో అభ్యర్థి వ్యక్తిగత బలం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో భావోద్వేగాలు, వ్యక్తిగత ఈగోలకు తావివ్వకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఒక్కో ఓటు కూడా కీలకమని, తొమ్మిది ఓట్లతో గెలిచిన సందర్భాలు, తొమ్మిది ఓట్లతో ఓడిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. "గెలుపే ముఖ్యం.. గెలుపు కోసం ఈగోలను పక్కన పెట్టాలి" అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి, సమర్థుడైన కార్యకర్త చుట్టూ ఏకాభిప్రాయం తీసుకురావాలని జగన్ సూచించారు. రాబోయే 60 నుంచి 70 రోజులు నాయకులు తమ నియోజకవర్గాలను దాటి వెళ్లకుండా స్థానిక ఎన్నికలపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని అన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా వైఎస్సార్‌సీపీ పాలన, కూటమి పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

పోలీసు అధికారులు తమ పదవులను దుర్వినియోగం చేయకుండా న్యాయంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జగన్ కోరారు. కార్యకర్తలను వేధించే లేదా అన్యాయం చేసే అధికారుల వివరాలను నమోదు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులపై భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా తటస్థంగా వ్యవహరించాలని కోరారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

# రేవంత్ కేబినెట్‌లో 'మార్పుల' మంత్రం!

మొదటి పేజీ తరువాయి

దీనితో పునర్వ్యవస్థీకరణ సమావేశాలలోపు చేయాలా ? లేకపోతే ఆ తరువాత చేపట్టాలా? అనే అంశంపై ఆరా తీస్తున్నట్టు తెలిసింది. అయితే ఉన్నపళంగా కొండా సురేఖను మాత్రమే కేబినెట్ నుంచి తప్పిస్తే, మహిళా, బీసీ సామాజిక వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంటుంది. ఆమె కుమార్తె సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసినందుకు ప్రతికారంగానే మంత్రి వర్గం నుంచి తొలగించారని విమర్శలు వచ్చే చాన్స్ ఉంది. అందుకని పనితీరు సరిగాలేని మంత్రులను తప్పిస్తే రాజకీయంగా విమర్శలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందనే కోణంలో ఏఐసీసీ నేతలు ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది. పనిలో పనిగా మంత్రుల వద్ద ఉన్న శాఖలను సైతం మార్చాలని అధిష్టానం భావిస్తున్నట్టు సమాచారం. కొందరు మంత్రులు తమ శాఖలను అడ్డంపెట్టుకుని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి. దీనితో అటు మంత్రివర్గ రిషఫ్లింగ్, ఇటు మంత్రుల శాఖల్లో మార్పులు చేపడితే పాలన వ్యవహారంలో భాగంగా మార్పులు, చేర్పులు చేశారని సంకేతాలు వెళ్తాయని అధిష్టానం ఆలోచన చేస్తున్నట్టుగా తెలిసింది.

**ఒప్పించే బాధ్యతలు ఏఐసీసీకి..**

కేబినెట్ నుంచి తప్పించే మంత్రుల జాబితాను ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానం ముందు పెట్టినట్టు తెలిసింది. సదరు మంత్రులను తప్పించేందుకు ఉన్న కారణాలను సైతం వివరించినట్టు సమాచారం. ఆ మంత్రులతో రాజీనామా చేయించే బాధ్యతలను మాత్రం ఏఐసీసీ పెద్దలు తీసుకునే చాన్స్ ఉందని తెలిసింది. రాజీనామాకు ఒప్పుకోకపోతే నయానో, భయానో దారిలోకి తెచ్చుకునే అవకాశం ఉంది. అయినా ఒప్పుకోకపోతే మాత్రం అప్పుడు బర్తరఫ్ అస్త్రాన్ని ప్రయోగించే అవకాశం ఉంటుందని ఏఐసీసీకి సన్నిహితంగా ఉండే ఓ నేత అభిప్రాయపడ్డారు. అయితే పదవి కోల్పోయిన తరువాత సదరు లీడర్లు మౌనంగా ఉంటారా ? ప్రభుత్వంపై ప్రతిరోజు విమర్శలు చేస్తే ఎలా ?అనే కోణంలో కూడా ఆరా తీస్తున్నారు. అందుకని కేబినెట్ ప్రక్షాళన తరువాత తలెత్తే రాజకీయ పరిణామాలను సైతం అంచనా వేసి, వాటిని కౌంటర్ చేసేందుకు కూడా వ్యూహరచన చేస్తున్నట్టు తెలిసింది.

**తాజా పరిణామాలతోనే ప్రక్షాళన**

మొన్నటి వరకు కేబినెట్ విస్తరణ అవసరం లేదని అటు కాంగ్రెస్ హైకమాండ్, ఇటు రాష్ట్రనేతలు భావించారు. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న రెండు బెర్తులను నింపడం పెద్ద సవాలుగా మారింది. ఎందుకంటే మంత్రి పదవులు ఆశిస్తోన్న ఎమ్మెల్యేల జాబితా చాలా పెద్దగా ఉండటంతో ఎవరిని సంతృప్తి పరచాలో అర్థం కాక మౌనంగా ఉన్నారు. కానీ కొండా సురేఖ కుమార్తె సృష్టించిన వివాదానికి తెర పడాలంటే కేబినెట్ పునర్వ్యవస్థీకరణ తప్పదని నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. కేబినెట్‌లోకి కొత్తగా మున్నూరు కాపు, ఓసీ సామాజిక వర్గంతో పాటు ఎస్టీ సామాజిక వర్గం వారికి అవకాశం దక్కనుంది. పనిలో పనిగా వర్షకాల సమావేశాల్లో పెండింగ్ లో ఉన్న డిప్యూటీ స్పీకర్ ఎన్నికను సైతం పూర్తి చేయాలని భావిస్తున్నారు. సామాజిక,జిల్లాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగనుంది.

**ఏఐసీసీకి నివేదిక :** కొండా సురేఖ ఎపిసోడ్‌లో పార్టీ ఎమ్మెల్యేల ఫిర్యాదుల ఆధారంగా క్రమశిక్షణ సంఘం పీసీసీకి నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదికతో పాటు పీసీసీ సైతం తన అభిప్రాయాలను హైకమాండ్‌కు అందచేయనుంది. దీనితో ఏఐసీసీ మంత్రి సురేఖ అంశంపై తుది నిర్ణయం తీసుకోనుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సుస్మితా చేసిన ఆరోపణలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని, లేకపోతే రానున్న రోజుల్లో మరికొంత మంది సీఎంపై విమర్శలు చేసేందుకు అలుసుగా మారే ప్రమాదం ఉందని పలువురు మంత్రులు తమ ఆందోళనను ఏఐసీసీ నేతలకు వివరించినట్టు తెలిసింది. సురేఖ అంశంపై చర్చించేందుకు ఏఐసీసీ నేతలు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను ఢిల్లీకి పిలిచే అవకాశం ఉంది.

# దేవాదుల పనులపై సమీక్షా సమావేశం



### పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి-కడియం శ్రీహరి

**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 25**

దేవాదుల ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ జలసౌధలోని ఈఎన్‌సీ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా పరిగణించి అవసరమైన నిధులు విడుదల చేసి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దేవాదుల ఎత్తిపోతల పథకంలోని గండి రామారం ఎడమ కాలువ నిర్మాణానికి భూసేకరణ పూర్తయినప్పటికీ పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. తక్షణమే పనులు ప్రారంభించి ఆయా ప్రాంతాల రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గండి రామారం ఎత్తిపోతల పథకంలో భాగమైన లిఫ్ట్-1, లిఫ్ట్-3 పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ వరకు నిర్మించిన టన్నెల్‌ను 15 రోజుల్లో వినియోగంలోకి తీసుకువచ్చి ఘనపూర్ రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించాలని కడియం శ్రీహరి కోరారు.దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3లోని తొమ్మిది మోటార్ల ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోసే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి దేవాదుల కింద ఉన్న పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే నెల్లుట్ల సమీపంలోని ఏశ్వంతపూర్ వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, అవసరమైన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలోని పెండింగ్ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు, గుత్తేదారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పాటు పనులకు అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సుగుట్ట ఘటనలో మరో వీడియో వైరల్..

### కలింగ బార్ వర్కర్లపై చర్యలు తీసుకోవాలి



**వరంగల్, తెలుగు గళం, ఆగస్టు 25**

ఉర్సుగుట్ట ఘటనపై రోజుకో కొత్త వీడియో వెలుగులోకి వస్తుండటంతో అసలు ఏం జరిగిందన్న దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది.తాజాగా బయటకు వచ్చిన మరో వీడియోలో కానిస్టేబుల్ దాడికి పాల్పడినట్లు కనిపించడంతో పాటు, కలింగ బార్‌లో పనిచేసే కొందరు వర్కర్లు సైతం కర్రలతో దాడి చేస్తున్న దృశ్యాలు కనిపించడం కలకలం రేపుతోంది.దీంతో ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసిన కలింగ బార్ వర్కర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికే ఘటనకు సంబంధించిన పలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన వీడియోలో ఒక వ్యక్తిపై పలువురు దాడి చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.ఇందులో కానిస్టేబుల్‌తో పాటు కలింగ బార్‌కు చెందిన కొందరు వర్కర్లు కూడా దాడిలో పాల్గొన్నట్లు కనిపించడం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. వీడియోలు వెలుగులోకి వస్తున్నప్పటికీ, దాడికి పాల్పడినట్లు కనిపిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న దానిపై స్పష్టత లేకపోవడం విమర్శలకు తావిస్తోంది.మరోవైపు ఈ ఘటనలో దాడికి గురైన వ్యక్తిపైనే కేసులు నమోదు చేసినట్లు సమాచారం.అయితే వీడియోల్లో దాడి చేస్తున్నట్లు కనిపిస్తున్న కానిస్టేబుల్, కలింగ బార్ వర్కర్లపై కేసులు నమోదయ్యాయా? వారిని విచారించారా?వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల ముందున్నాయి. ఒకవేళ వీడియోలో కనిపిస్తున్న దృశ్యాలు వాస్తవమే అయితే, దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై సమానంగా చట్టం అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.చట్టం అందరికీ సమానమేనన్న నమ్మకాన్ని పోలీసులు నిలబెట్టాలి. పోలీసు శాఖకు చెందిన వ్యక్తి దాడిలో పాల్గొన్నట్లు వీడియోలో కనిపిస్తే ఆ అంశంపైనా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. అదే సమయంలో కలింగ బార్ వర్కర్లు దాడికి పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే వారిపైనా ఎలాంటి మినహాయింపులు లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.సీసీ కెమెరా ఫుటేజీ, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను పోలీసులు పూర్తిస్థాయిలో పరిశీలించి ఘటనకు ముందు, ఘటన సమయంలో జరిగిన పరిణామాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఒక వ్యక్తిపై మాత్రమే కేసులు నమోదు చేసి, ఇతరుల పాత్రను విస్మరిస్తే దర్యాప్తుపై అనుమానాలు మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.తప్పు చేసిన వ్యక్తి ఎవరైనా చట్టం ముందు సమానమే. వీడియోల్లో దాడికి పాల్పడినట్లు కనిపిస్తున్న కలింగ బార్ వర్కర్లపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, నేరం రుజువైతే కఠిన చర్యలు తీసుకోవాలి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కానిస్టేబుల్ పాత్రపైనా నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నారు.ఇదిలా ఉండగా, ఉర్సుగుట్ట ఘటనకు సంబంధించి నమోదైన కేసులు, వీడియోల్లో కనిపిస్తున్న వ్యక్తుల పాత్ర, కానిస్టేబుల్‌తో పాటు కలింగ బార్ వర్కర్లపై తీసుకున్న చర్యలపై పోలీసుల అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తాజాగా మరో వీడియో బయటకు రావడంతో ఈ కేసులో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న దానిపై ఆసక్తి నెలకొంది.

# ఆర్టీసీ యాజమాన్యం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

### ఉద్యోగ భద్రత కల్పించి పెంచిన పని భారాన్ని తగ్గించాలి:

### టి.ఎస్.ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు హెచ్. బసవయ్య"

**సత్తుపల్లి,ఆర్ సి,ఆగస్టు25 (తెలుగుగళం) న్యూస్ :** ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని టి.ఎస్.ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు హెచ్. బసవయ్య డిమాండ్ చేశారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఎదుట డిపో కమిటీ కార్యదర్శి దొరబాబు అధ్యక్షతన నిర్వహించిన నిరాహార దీక్షకు ఆయన హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపారు.




ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులకు అలవెన్సులను 80 శాతానికి పెంచి అమలు చేయడంతో పాటు, 2021 పే స్కేల్ బకాయిలపై స్పష్టత ఇచ్చి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన కార్మికులకు జూనియర్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగులకు భద్రత కల్పిస్తూ రెగ్యులరైజేషన్ చేపట్టాలని కోరారు. ఆర్టీసీలో పెంచిన పని భారాన్ని తగ్గించాలని, పదవీ విరమణ పొందిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన దీక్షకు సీఐటీయూ, రైతు సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొలికపోగు సర్వేశ్వరరావు, సీఐటీయూ నాయకుడు మోరంపూడి పాండురంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్షల్లో లేవనెత్తిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆర్టీసీ ఈడీ కమిటీతో అంగీకరించిన అంశాలపై తగిన నిర్ణయం తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లూరు చంద్రశేఖర్ కూడా నిరాహార దీక్షకు హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపారు. మహిళా సంఘం డివిజన్ అధ్యక్షులు చెరుకు రత్నకుమారి, పుష్పవల్లి పాల్గొన్నారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి దొరబాబు, రీజన్ సహాయ కార్యదర్శి కృష్ణారెడ్డి, డిపో కమిటీ అధ్యక్షుడు ఎస్.వి.రావు, ఎన్.జాకబ్, జగన్నాథం, కృష్ణవేణి, మంజురాణి, ధనలక్ష్మి, పలువురు ఆర్టీసీ కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఖమ్మం ధర్నాచౌక్‌లో ఒకరోజు నిరసన దీక్ష

**ఖమ్మం,ఆగస్టు25(తెలుగు గళం) న్యూస్ :** గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం ధర్నాచౌక్‌లో గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించారు. దీక్షను సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందినంతా రెండో వేతన సవరణ సంఘం పరిధిలోకి తీసుకువచ్చి కనీస వేతనాన్ని రూ. 26 వేలుగా నిర్ణయించాలని కోరారు.



సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ మాట్లాడుతూ 51వ ప్రభుత్వ ఉత్తర్వులను సవరించాలని, బహుళ ప్రయోజన కార్మికుల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిల్లు వసూలుదారులకు ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు.

సీఐటీయూ జిల్లా కోశాధికారి చలమాల విఠల్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక మార్గం ద్వారా కార్మికుల ఖాతాల్లో వేతనాలు నేరుగా జమ చేయాలని కోరారు. వయసు పైబడటం, అనారోగ్యం కారణంగా మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా సిబ్బందిని తొలగించే సర్పంచ్‌లపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాలపల్లి మోహన్‌రావు మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదు కాని పంచాయతీ కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేయాలని, ప్రతి కార్మికుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు, రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.




శ్రామిక మహిళా విభాగం కన్వీనర్ పి. రమ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ దళిత, వెనుకబడిన వర్గాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకోవడం సరికాదన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, నిరసన కార్యక్రమానికి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.



నిరసన దీక్ష అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు కార్మికులు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిశీలిస్తానని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా వివరాలు సేకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.కె. హుస్సేన్, మరీదు పుల్లారావు, దొంటే నాగేశ్వరరావు, ఉపేంద్ర, ఎస్. నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు ఈ. రాములు, ప్రభాకర్, బాదావత్ శ్రీను, సంఘం బాధ్యులు దర్శి సింగ్, ఎస్.కె. కాసిం, జి. రామారావు, పి. శ్రావణ్‌కుమార్, ఈ. భూషయ్య, డి. గోపాల్‌రావు, ఎం. వెంకటేశ్వర్లు, బి. సతీష్, బి. ప్రసాద్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా ఎస్పీ రూపొందించిన 'CMS'కు ప్రతిష్టాత్మక అవార్డు.




**తెలుగు గళం:** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్. రూపొందించిన వినూత్న 'కోర్టు మానిటరింగ్ సిస్టమ్' (CMS) ప్రాజెక్టుకు జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. జైపూర్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఎస్పీ గారు 'టెక్నాలజీ సభా ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026'ను అందుకున్నారు. కోర్టు కేసులు, నిందితుల వివరాలు, కేసు స్థితి మరియు పర్యవేక్షణ, కోర్టు సమన్లు, వారెంట్ల ప్రక్రియ డిజిటలైజ్ కావడం వల్ల కేసుల విచారణ వేగవంతమై, నేరస్థులకు సకాలంలో శిక్షలు పడేలా జమీా వ్యవస్థ ఉపయోగపడుతుంది.

# తాటికాయల నరేందర్ మాదిగ కుటుంబాన్ని పరామర్శించిన మధుసూదన్ రెడ్డి



**తెలుగు గళం ,యాదాద్రి భువనగిరి:** MRPS యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు తాటికాయల నరేందర్ మాదిగ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసి, ఫీరజాదిగూడ మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి నరేందర్ మాదిగ నివాసానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో మధుసూదన్ రెడ్డి స్వయంగా వచ్చి తమ కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం చెప్పడం పట్ల తాటికాయల నరేందర్ మాదిగ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ మాదిగ మాట్లాడుతూ "మా మాతృమూర్తిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మా కుటుంబానికి, మధుసూదన్ రెడ్డన్న ఆత్మీయ పలకరింపు మరియు ఓదార్పు మాటలు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి. ఈ కష్ట సమయంలో మీరు వచ్చి మాకు అందించిన కొండంత అండను, మీ ఆత్మీయతను మా కుటుంబం ఎప్పటికీ మరువలేదు" అని భావోద్వేగంతో పేర్కొన్నారు. మా బాధలో భాగస్వామిగా నిలిచిన మధుసూదన్ రెడ్డన్నకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు చొప్పరి బాలకృష్ణ, 2వ వార్డు సభ్యులు ముదుగుల శ్రీకాంత్, 7వ వార్డు సభ్యులు సిహెచ్. శేఖర్, నాయకులు ఉపేందర్, నాగరాజు, బన్నీ, రవితేజలతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తాటికాయల నరేందర్ మాదిగ కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

# ఆత్మహత్యలు వద్దు... ప్రాణాలు ముద్దు

జీవితం ఎంతో విలువైనది.ప్రతి మనిషి జీవితంలో సుఖాలు,దుఃఖాలు,విజయాలు,వైఫల్యాలు సహజం.ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని అధిగమించే అవకాశం ఉంటుంది.కానీ ఒకసారి ప్రాణం కోల్పోతే తిరిగి పొందడం సాధ్యం కాదు.అందుకే "ఆత్మహత్యలు వద్దు...ప్రాణం ముద్దు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.నేడు దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు సంబంధించిన వార్తలు సమాజాన్ని కలచివేస్తున్నాయి.విద్యార్థులు, యువత, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు, కుటుంబ బాధ్యతలు మోస్తున్న వ్యక్తులు వివిధ సమస్యల కారణంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే ఏ సమస్య వచ్చినా జీవితాన్ని ముగించుకోవడం పరిష్కారం కాదు.సమస్య తాత్కాలికం కావచ్చు..పరిస్థితులు మారవచ్చు..కానీ జీవితం మాత్రం అమూల్యం.ఆత్మహత్యలకు ఒకే ఒక్క కారణం ఉండదు. వ్యక్తిగత, కుటుంబ,ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, వ్యవసాయ, ఆరోగ్య, సంబంధాలకు సంబంధించిన అనేక సమస్యలు ఒకదానితో ఒకటి కలిసినప్పుడు వ్యక్తి తీవ్ర ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారం, కుటుంబ కలహాలు, ప్రేమలో విఫలం కావడం, ఉద్యోగం కోల్పోవడం, చదువులో వైఫల్యం, అనారోగ్యం, ఒంటరితనం, అవమానాలు, వేధింపులు, సంబంధాల్లో విభేదాలు వంటి పరిస్థితులు కొందరిని నిస్సహాయతకు గురిచేయవచ్చు. దేశానికి అన్నం పెట్టే రైతు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాడు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చు, సాగునీరు, విద్యుత్ వంటి పెట్టుబడి వ్యయాలు పెరగడం, మరోవైపు పంటకు ఆశించిన ధర లభించకపోవడం రైతుపై ఆర్థిక ఒత్తిడిని పెంచవచ్చు. ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, కరువు, వడగండ్ల వాన, తెగుళ్లు, పంట దిగుబడి తగ్గడం వంటి పరిస్థితులు రైతు కుటుంబాలను మరింత ఇబ్బందుల్లోకి నెట్టవచ్చు. పంట కోసం చేసిన వ్యవసాయ రుణాలు, ఇతర ఆర్థిక బాధ్యతలు,పంట నష్టాలు, మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులు, కుటుంబ అవసరాలు వంటి అంశాలు కలిసి కొందరు రైతుల్లో తీవ్ర ఆందోళన, నిస్సహాయతకు కారణమవుతాయి. అయితే వ్యవసాయంలో నష్టం వచ్చినా అది జీవితానికి ముగింపు కాదు. రైతు ప్రాణం ఏ పంటకన్నా విలువైనది. సమస్యలను కుటుంబ సభ్యులతో పంచుకోవడం, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాలు, బ్యాంకులు, చట్ట బద్ధమైన ఆర్థిక సలహా వ్యవస్థల సహాయం తీసుకోవడం ద్వారా అందుబాటులో ఉన్న పరిష్కార మార్గాలను అన్వేషించాలి. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారు, స్నేహితులు అతనికి అండగా నిలవాలి. పంట నష్టం లేదా అప్పుల గురించి మాట్లాడుతున్న రైతును విమర్శించడం, అవమానించడం కాకుండా అతని పరిస్థితిని అర్థం చేసుకుని ధైర్యం చెప్పాలి.అవసరమైతే నిపుణుల సలహా,ఆర్థిక సహాయం లేదా అందుబాటులో ఉన్న ప్రభుత్వ, చట్టబద్ధమైన సహాయ మార్గాల గురించి సమాచారం అందించాలి.ఆర్థిక ఇబ్బందులు అనేక కుటుంబాలను వేధిస్తున్నాయి. ఆదాయం తగ్గిపోవడం, ఉద్యోగం కోల్పోవడం,వ్యాపారంలో నష్టం,కుటుంబ అవసరాలు పెరగడం వంటి కారణాలతో కొందరు అప్పులు చేయాల్సి వస్తోంది.బ్యాంకు రుణాలు,గృహ రుణాలు,వాహన రుణాలు, విద్యా రుణాలు,వ్యవసాయ రుణాలు,వ్యాపార రుణాలు, మైక్రోఫైనాన్స్ రుణాలు, క్రెడిట్ కార్డు బకాయిలు, చట్టబద్ధమైన డిజిటల్ రుణాలు, బంధువులు లేదా స్నేహితుల వద్ద తీసుకున్న అప్పులు,వైద్య ఖర్చుల కోసం చేసిన రుణాలు వంటి వివిధ ఆర్థిక బాధ్యతలు ఒత్తిడిని పెంచవచ్చు.అప్పులు పెరగడం,వాయిదాలు చెల్లించలేకపోవడం,వడ్డీ భారం,అప్పులు తీర్చలేననే భయం వంటి పరిస్థితులు కొందరిలో నిస్సహాయతను పెంచవచ్చు.కానీ అప్పు ఎంత ఉన్నా అది జీవితానికి ముగింపు కాదు. కుటుంబ సభ్యులతో సమస్యను పంచుకోవడం, రుణదాతలతో చర్చించడం, ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కారం వెతకడం ద్వారా పరిస్థితిని ఎదుర్కోవచ్చు.కుటుంబ కలహాలు కూడా వ్యక్తి మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. భార్యాభర్తల మధ్య విభేదాలు,దాంపత్య సమస్యలు, విడాకులు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, తల్లిదండ్రులు-పిల్లల మధ్య అపార్థాలు వంటి అంశాలు ఒంటరితనానికి దారితీయవచ్చు."నన్నెవరూ అర్థం చేసుకోవడం లేదు" అనే భావన పెరిగినప్పుడు సమస్య మరింత తీవ్రమవుతుంది. అందుకే కుటుంబ సభ్యులు ఒకరినొకరు విమర్శించకుండా మాట్లాడుకోవడం, సమస్యలను కలిసి పరిష్కరించుకోవడం, అవసరమైతే కౌన్సెలింగ్ సహాయం తీసుకోవడం అవసరం. యువతలో ప్రేమ వ్యవహారాలు కూడా కొన్నిసార్లు తీవ్రమైన భావోద్వేగాలకు కారణమవుతున్నాయి. ప్రేమలో విఫలం కావడం, తిరస్కరణ, సంబంధంలో విభేదాలు, వివాహానికి కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడం వంటి సంఘటనలను కొందరు జీవితాంతం కొనసాగే బాధగా భావిస్తారు. కానీ ఒక సంబంధం ముగియడం జీవితానికి ముగింపు కాదు. కాలంతో పరిస్థితులు మారవచ్చు. అలాంటి సమయంలో యువతను విమర్శించకుండా వారి బాధను వినడం, కుటుంబం అండగా నిలవడం ఎంతో ముఖ్యం. చదువు, ఉద్యోగ రంగాల్లో పెరుగుతున్న పోటీ కూడా యువతపై ఒత్తిడిని పెంచుతోంది. పరీక్షల్లో ఆశించిన మార్కులు రాకపోవడం, పోటీ పరీక్షల్లో వైఫల్యం, ర్యాంకు రాకపోవడం, తల్లిదండ్రుల అధిక అంచనాలు, ఉద్యోగం రాకపోవడం, ఉద్యోగంలో అధిక




పని భారం లేదా ఉద్యోగం కోల్పోవడం వంటి పరిస్థితులు నిరాశకు కారణం కావచ్చు. ఒక పరీక్షలో వైఫల్యం జీవితానికి ముగింపు కాదని,ఒక అవకాశం కోల్పోతే మరో అవకాశం కోసం ప్రయత్నించవచ్చని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు భరోసా ఇవ్వాలి. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగం కూడా యువత జీవితంలో పెరిగింది. తల్లిదండ్రులు మందలించడం, మొబైల్ లేదా వాహనం కొనివ్వకపోవడం, స్నేహితులతో విభేదాలు వంటి సంఘటనలను కొందరు తీవ్రంగా తీసుకునే అవకాశం ఉంది.సోషల్ మీడియాలో ఇతరులతో పోల్చుకోవడం,ట్రోలింగ్,సైబర్ వేధింపులు,ఆన్‌లైన్ సంబంధాల్లో సమస్యలు కూడా మానసిక ఒత్తిడిని పెంచవచ్చు.అయితే ఏ ఘటననైనా ఒక్క కారణంతో ముడిపెట్టకుండా మొత్తం పరిస్థితిని అర్థం చేసుకోవాలి.మానసిక ఆరోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేయకూడదు.తీవ్రమైన నిరాశ,ఆందోళన,మాదకద్రవ్య వినియోగం వంటి పరిస్థితులు కొందరిలో ప్రమాదాన్ని పెంచవచ్చు.అయితే ఆత్మహత్య ఆలోచనలు ఉన్న ప్రతి వ్యక్తికి మానసిక రుగ్మత ఉందని భావించడం సరికాదు. జీవన ఒత్తిళ్లు, కుటుంబ సమస్యలు, సంబంధాల సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం, హింస, ఒంటరితనం వంటి అంశాలు కూడా సంక్షోభానికి కారణం కావచ్చు.ఎవరైనా అకస్మాత్తుగా అందరినీ దూరం పెట్టడం,తీవ్ర నిరాశ వ్యక్తం చేయడం,జీవితంపై ఆశ లేదని చెప్పడం,మరణం గురించి మాట్లాడటం,సాధారణంగా ఇష్టపడే విషయాలపై ఆసక్తి కోల్పోవడం వంటి మార్పులు చూపిస్తే కుటుంబ సభ్యులు నిర్లక్ష్యం చేయకూడదు.వారి మాటలను ప్రశాంతంగా వినాలి.విమర్శించకుండా మాట్లాడాలి.ఒంటరిగా వదిలేయకుండా అండగా ఉండాలి.అవసరమైతే మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకోవాలి.ఆత్మహత్య గురించి మాట్లాడుతున్న వ్యక్తికి కేవలం "ధైర్యంగా ఉండు" అని చెప్పడం మాత్రమే సరిపోదు.ముందుగా వారి బాధను అర్థం చేసుకోవాలి."నీ సమస్య ఏమిటో చెప్పు..నేను నీతో ఉన్నాను" అనే భరోసా ఇవ్వాలి.నమ్మకమైన కుటుంబ సభ్యులు,స్నేహితులకు విషయం తెలియజేయాలి.పరిస్థితి అత్యవసరంగా అనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రిని ఆశ్రయించాలి.భారతదేశంలో మానసిక ఆరోగ్య సహాయం కోసం కేంద్ర ప్రభుత్వ టెలీ-మానస్ సేవ అందుబాటులో ఉంది.14416 లేదా 1800-89-14416కు ఫోన్ చేసి మానసిక ఆరోగ్య సహాయం,కౌన్సెలింగ్ పొందవచ్చు.జీవితంలో అప్పులు రావచ్చు..పంట నష్టం రావచ్చు..ఉద్యోగం పోవచ్చు..పరీక్షలో వైఫల్యం రావచ్చు..ప్రేమలో విఫలం కావచ్చు..కుటుంబంలో గొడవలు రావచ్చు..వ్యాపారంలో నష్టం రావచ్చు..అనారోగ్యం రావచ్చు.కానీ ఇవేవీ జీవితానికి ముగింపు కాదు.పరిస్థితులు ఎప్పటికీ ఒకేలా ఉండవు.సరైన సమయంలో సరైన సహాయం తీసుకుంటే ఎన్నో సమస్యలను అధిగమించవచ్చు.ఒక క్షణిక నిర్ణయం ఒక వ్యక్తి జీవితాన్నే కాదు..మొత్తం కుటుంబాన్ని తీరని విషాదంలోకి నెట్టవచ్చు.ముఖ్యంగా రైతు ఆత్మహత్య ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు..అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భవిష్యత్తును కూడా ప్రభావితం చేస్తుంది.అందుకే కష్టాల్లో ఉన్న రైతును,విద్యార్థిని,యువకుడిని,ఉద్యోగిని లేదా ఎవరినైనా ఒంటరిగా వదిలేయకుండా అతని మాట వినడం,అర్థం చేసుకోవడం,అవసరమైన సమయంలో చేయూత అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

### ఆత్మహత్యలు పరిష్కారం కాదు - ఓర్పుతో ఎదుర్కోవాలి

ఆత్మహత్య పరిష్కారం కాదు..సమస్యలకు పరిష్కారం వెతకాలి.కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోకుండా ఓర్పుతో ఎదుర్కోవాలి. బాధను మనసులో దాచుకోకుండా మాట్లాడాలి. అవసరమైనప్పుడు సహాయం కోరాలి.రైతు ప్రాణం విలువైనది.. విద్యార్థి ప్రాణం విలువైనది.. యువత ప్రాణం విలువైనది.. ప్రతి మనిషి ప్రాణం అమూల్యమైనది. జీవితం అమూల్యం.. సమస్య తాత్కాలికం. సమస్యకు ముగింపు వెతకాలి కానీ జీవితానికి కాదు.

# మిలాద్ ఉన్ నబీ..మానవాళికి మహనీయుని సందేశం

(తెలుగు గళం దినపత్రిక ప్రత్యేక కథనం)



ప్రేమ, శాంతి, సోదరభావం, కరుణకు ప్రతీకగా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితం । సమాజంలో మానవీయ విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని చాటే పవిత్ర సందర్భం.మిలాద్ ఉన్ నబీ..ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన, ప్రాముఖ్యత కలిగిన సందర్భం. ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పర్వదినాన్ని ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితాన్ని, ఆయన బోధించిన విలువలను స్మరించుకుంటారు.ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితం మానవాళికి ఒక గొప్ప మార్గదర్శకంగా నిలిచింది. సత్యం, న్యాయం, దయ, క్షమ, సహనం, పేదల పట్ల ప్రేమ, అనాథల పట్ల ఆదరణ, పొరుగువారి హక్కుల పరిరక్షణ వంటి అనేక మానవీయ విలువలను ఆయన తన జీవితం ద్వారా ఆచరించి చూపించారు. మనిషి పట్ల మనిషికి గౌరవం ఉండాలని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవాలని ఆయన బోధనలు సూచిస్తాయి.మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మసీదులు, ఇస్లామిక్ సంస్థలు, ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, ఖురాన్ పఠనం, ప్రవక్త జీవిత చరిత్రపై ప్రసంగాలు, మతపరమైన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పలుచోట్ల శాంతి సందేశాలతో ర్యాలీలు, పేదలకు అన్నదానం, సేవా కార్యక్రమాలు కూడా చేపడుతారు.ఈ పవిత్ర సందర్భం కేవలం ఒక పండుగగా కాకుండా మన జీవితాలను ఆత్మపరిశీలన చేసుకునే అవకాశంగా భావించాలి.మన మాటల్లో నిజాయితీ, మన చేతల్లో దయ, మన ప్రవర్తనలో సహనం, సమాజం పట్ల బాధ్యత ఉండేలా చూసుకోవడం ప్రవక్త బోధనలకు నిజమైన గౌరవం.నేటి సమాజంలో విభేదాలు, ద్వేషాలు, అసహనం పెరుగుతున్న పరిస్థితుల్లో ప్రేమ, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరం. భిన్న మతాలు, భిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ మనమంతా ఒకే సమాజంలో కలిసి జీవిస్తున్నామనే భావనను బలపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.మిలాద్ ఉన్ నబీ మనకు అందించే ప్రధాన సందేశం ఇదే-మానవత్వాన్ని ప్రేమిద్దాం..శాంతిని కాపాడుదాం..బాధితులకు అండగా నిలుద్దాం.. సమాజంలో సోదరభావాన్ని పెంపొందిద్దాం.ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చూపిన సత్యం, న్యాయం, దయ, కరుణ మార్గంలో నడవడమే ఈ పవిత్ర సందర్భానికి నిజమైన అర్థం. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రతి ఇంట్లో శాంతి, ప్రతి మనసులో ప్రేమ, ప్రతి కుటుంబంలో సంతోషం, సమాజంలో సోదరభావం వెల్లివిరియాలని ఆకాంక్షిద్దాం.

మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు.



(ముహమ్మద్ సలీం తెలుగు గళం దినపత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో)

# అధికార పార్టీ కుయుక్తులు సమర్థవంతంగా ఎదుర్కుందాం: వైఎస్ జగన్మోహన్ రెడ్డి

- స్దానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జులకు దిశానిర్దేశం
- రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి తోకలిసి హజరైన మదనపల్లె సమన్వయకర్త ఎస్. నిసార్ అహమ్మద్





తెలుగు గళం: సిఎం చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం స్దానిక సంస్థల ఎన్నికలలో గెలవడానికి ఎలాంటి కుయుక్తులైన పన్నుతుంది, సమర్ధవంతంగా ఎదుర్కొని దీటైన అభ్యర్థులను నిలపడానికి సిద్ధంగా వుండాలని వైయస్సార్ సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జులు, ఎమ్మెల్యేలతో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో వైఎస్సార్సీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి తోకలిసి మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త ఎస్. నిసార్ అహమ్మద్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎస్.నిసార్ అహమ్మద్ మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన సూచనలు సలహాలు మేరకు స్దానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి చెక్ పెట్టెవిధంగా వ్యవహరిస్తామని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త ఎస్. నిసార్ అహమ్మద్ తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని, ఆ మేరకు అన్నిరకాల సర్వేల ద్వారా తెలుస్తోందని జగన్మోహన్ రెడ్డి తెలిపారని వెల్లడించారు. స్థానిక ఎన్నికలను నేతలు ఆషామాషీగా తీసుకోవద్దని సూచించారని, ఇవి కేవలం గెలుపోటములకు సంబంధించిన ఎన్నికలు కావని, మన కార్యకర్తల కోసం నిలబడాల్సిన ఎన్నికలు అని జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారని తెలిపారు. అయితే చంద్రబాబునాయుడు ఎన్నికలను నిష్పక్షపాతంగా జరగనివ్వరని, అందుకు తగినట్లుగా వ్యవహరిస్తామని తెలిపారు. సంస్థల ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను నిలబెడతాం పోటీ లేకుండా ఏకగ్రీవాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్కారం ఉండకూడదని జగన్మోహన్ రెడ్డి, పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి ఆదేశాలు, సూచనలు మేరకు ఎన్నికలలో దీటైన అభ్యర్థులు నిలపడం పక్కా అని తెలియజేశారు.

# గౌరారంలో ఘనంగా వనమహోత్సవం..

## పచ్చదనం కోసం మొక్కలు నాటిన సర్పంచ్



తెలుగు గళం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గౌరారం గ్రామంలో వనమహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. లక్ష్మణ్, వార్డు సభ్యులు కుమ్మరి రాజు, గొల్ల మారుతి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by BARISHETTI SRIKANTH on be half Of Telugu galam
H.No: H.NO: 8-2-293/82/BJR/127, BJR NAGAR, FILM NAGAR, GREATER HYDERABAD(M.CORP), PO:JUBILEE HILLS, HYDERABAD, TELANGANA - 500033.
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.